




# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

మెదక్ సంగారెడ్డి సిద్దిపేట

శనివారం 04 అక్టోబర్ 2025 ఋ


# ఎమ్మెల్యే, ఎంపీ, సీఎం, ప్రధాని పదవులకు రిజర్వేషన్ రోటేషన్ కావాలా?"

## ప్రజల్లో కొత్త చర్చలు

**కొండాపూర్ మెజర్ న్యూస్**

స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి ఐదు సంవత్సరాలకు ఒకసారి రిజర్వేషన్లు మారుస్తారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మహిళలకు సమాన అవకాశాలు కల్పించే ఈ విధానం గ్రామీణ స్థాయిలో చురుకైన ప్రజాస్వామ్యానికి దోహదపడుతోంది. అయితే, ఇప్పుడు ప్రజల్లో కొత్త చర్చ మొదలైంది. ఎమ్మెల్యేలు, ఎంపీలు, ముఖ్యమంత్రి, ప్రధానమంత్రి వంటి ఉన్నత పదవులకూ అదే తరహా రిజర్వేషన్ రోటేషన్ ఎందుకు ఉండకూడదన్న ప్రశ్న వేడెక్కుతోంది

"అన్ రిజర్వుడ్" హోదా ఎప్పటికీ?

చరిత్రలో ఎప్పటినుంచీ ఉన్నత పదవులు ఎక్కువగా "అన్ రిజర్వుడ్"గా కొనసాగుతున్నాయి. అయితే స్థానిక సంస్థల్లో మాత్రం ప్రతి ఐదు



మిగతా 2 లో..

## జగ్గారెడ్డి ఆధ్వర్యంలో సంగారెడ్డిలో

# ఘనంగా దసరా వేడుకలు

**ఆటపాటలతో కళాకారుల ఆధ్వర్యంలో అట్టహాసంగా జరిగిన దసరా ఉత్సవాలు**

**సమాజంలో యువత పోకడ లో మార్పు రావాలి**

**రామాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన జగ్గారెడ్డి దంపతులు.**

**సంగారెడ్డి మున్సిపల్ చైర్మన్ ను ప్రకటించిన జగ్గారెడ్డి**

**పది సంవత్సరాల వరకు ఎమ్మెల్యేగా పోటీ చేయను జగ్గారెడ్డి..**

**వచ్చే ఎన్నికల్లో నిర్మల పోటీ చేస్తుంది జగ్గారెడ్డి కీలక ప్రకటన**



మిగతా 2 లో..

**సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్**

సంగారెడ్డి పట్టణంలోని అంబేద్కర్ మైదానంలో దసరా ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమాల్లో, కళాకారులు ఆటపాటలతో, నృత్యాలు ఆకట్టుకున్నాయి. సంగారెడ్డి నియోజకవర్గ ప్రజలకు దసరా శుభాకాంక్షలు తెలుపుతూ ప్రత్యేకంగా యువతకు సందేశాన్ని తెలియజేశారుఈరోజు యువత



## సంగారెడ్డి రూరల్ ఎస్ఐ రవీందర్ ను సస్పెండ్ చేసిన ఎస్పీ పరితోష్ పంకజ్

**ఓ కేసు దర్యాప్తులో భాగంగా ఒక వ్యక్తి నుండి డబ్బు డిమాండ్ చేసిన ఎస్ఐ రవీందర్ పై ఎస్పీ సీరియస్.**

**ప్రాథమిక విచారణ నివేదిక ఆధారంగా పై అధికారులకు శాఖపరమైన చర్యలకు సిఫార్సు చేసిన జిల్లా ఎస్పీ..**

**ఐజీపీ ఆదేశాల మేరకు సంగారెడ్డి రూరల్ ఎస్ఐ రవీందర్‌ను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ.**




**సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్**

ఈ సందర్భంగా ఎస్పీ ఒక ప్రకటనలో వివరిస్తూ సంగారెడ్డి రూరల్ పోలీసు స్టేషన్ కు సంభందించిన ఓ కేసులో రవీందర్ ఎస్ఐ ఒక వ్యక్తి నుండి డబ్బులను అడిగినందుకు గాను, సంబంధిత వ్యక్తి డబ్బులు ఇవ్వలేనని,మనస్థాపానికి లోనై శివ్వంపేట వద్ద బ్రిడ్జిపై నుండి దూకి అదృశ్యమయ్యాడు. అందుకు సంబంధించి మిస్సింగ్ అయిన వ్యక్తి యొక్క భార్య జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేయడంతో, ఎస్పీ సంగారెడ్డి డీఎస్పీ ద్వారా ప్రాథమిక విచారణ జరిపించి, నివేదిక ఆధారంగా ఉన్నతాధికారులకు రూరల్ ఎస్ఐ పై క్రమశిక్షణ

మిగతా 2 లో..

## చల్మెడలో వైభవంగా విజయదశమి వేడుకలు



7 లో..

## ఎమ్మెల్యే, ఎంపీ, సీఎం, ప్రధాని పదవులకు

# రిజర్వేషన్ రోటేషన్ కావాలా?"

(మొదటి పేజీ తరువాయి..)

సంవత్సరాలకు ఒకసారి రిజర్వేషన్లు తప్పనిసరిగా మారుతాయి. ప్రజల్లో ఒక వాదన వినిపిస్తోంది



పెద్ద పదవులు మాత్రం శాశ్వతంగా అన్ రిజర్వుడ్ ఎందుకు ఉండాలి? సమానత్వం కోసం కొత్త ఆలోచనగ్రామ సర్పంచ్ నుండి మండల ఎంపీపీ, జడ్పీటీసీ వరకు రిజర్వేషన్లు మారుతున్నప్పుడు, ఎమ్మెల్యే, ఎంపీ, సీఎం, ప్రధాని స్థాయిలో కూడా రిజర్వేషన్లు రోటేషన్ విధానం వస్తేనే నిజమైన సమానత్వం సాధ్యమవుతుందని ఒక వర్గం వాదిస్తోంది. దీంతోపాటు సామాన్య వర్గాలకూ ఉన్నత స్థాయి పదవుల్లో మరిన్ని అవకాశాలు వస్తాయని విశ్వాసం వ్యక్తమవుతోంది.

### చట్టపరమైన మార్పుల అవసరమా?

ప్రస్తుత రాజ్యాంగం ప్రకారం, శాసనసభలు, పార్లమెంట్ లో కొన్ని సీట్లకు రిజర్వేషన్ ఉన్నా, సీఎం లేదా ప్రధాని పదవులకు ప్రత్యేక రిజర్వేషన్ అమలులో లేదు. దీనిని మార్చాలంటే కొత్త చట్టాలు రావాలని, పార్లమెంట్‌లో చర్చలు జరగాలని నిపుణులు సూచిస్తున్నారు.

### ప్రజాస్వామ్యంలో చరిత్రాత్మక నిర్ణయమా?

ఈ ఆలోచన అమల్లోకి వస్తే భారత ప్రజాస్వామ్య చరిత్రలో అది ఒక మైలురాయి అవుతుందనే అభిప్రాయాలు వినిపిస్తున్నాయి. గ్రామస్థాయి నుంచి దేశస్థాయి వరకు ఒకే విధమైన రిజర్వేషన్ రోటేషన్ అమలవుతుందంటే అది సమానత్వానికి ప్రతీకగా నిలుస్తుంది.

## సంగారెడ్డి రూరల్ ఎస్ఐ రవీందర్ ను సస్పెండ్ చేసిన ఎస్పీ పరితోష్ పంకజ్

(మొదటి పేజీ తరువాయి..)




చర్యలకు సిఫార్సు చేసి, మల్టీ జోన్–%II% ఐజీ ఆదేశాల మేరకు సంగారెడ్డి రూరల్ ఎస్ఐ రవీందర్ ను విధుల నుండి సస్పెండ్ చేసినట్లు తెలిపారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యం, అవినీతి ఎట్టి పరిస్థితుల్లోనూ సహించేది లేదని,ఏ స్థాయి లో ఉన్న వారైన శాఖపరమైన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ హెచ్చరించారు.

## జగ్గారెడ్డి ఆధ్వర్యంలో సంగారెడ్డిలో

# ఘనంగా దసరా వేడుకలు

(మొదటి పేజీ తరువాయి..)

పెడదారిన పడుతుందని తల్లిదండ్రులను గౌరవించడం, ఆల్కహాల్ మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, పిల్లలపై తల్లిదండ్రులు ఎన్నో ఆశలు పెట్టుకుంటారని, ఈరోజు యువత చెడు వ్యసనాలకు బానిసలై తల్లిదండ్రులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని జగ్గారెడ్డి తెలిపారు. విజయదశమి సందర్భంగా అంబేద్కర్ మైదానంలో ఏర్పాటు చేసిన సంగీత విభావరిలో కళాకారులు సినీ గీత పాటలు పాడి సంగారెడ్డి పట్టణ ప్రజలలో ఉత్సాహాన్ని నింపారు. అనంతరం జగ్గారెడ్డి మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ భక్తి భావంతో ఉండాలని తల్లిదండ్రుల సూచనలను దృష్టిలో పెట్టుకొని మెలగాలని సమాజంలో చెడుపై మంచి సాధించడం విజయదశమి యొక్క గొప్పతనం అని శ్రీరాముని పాటలు పాడుతూ సంగారెడ్డి పట్టణ ప్రజలను ఆకట్టుకున్నారు. సంగారెడ్డి నియోజకవర్గ అభివృద్ధికి నిధులు తీసుకువచ్చి అభివృద్ధి చేస్తా జగ్గారెడ్డి ఇంకా మూడు సంవత్సరాలు కాంగ్రెస్ అధికారంలో ఉంటుందని, సంగారెడ్డి నియోజకవర్గ అభివృద్ధికి సీఎం రేవంత్ రెడ్డి, దగ్గరకు వెళ్లి అభివృద్ధి నిధులు తీసుకురావడానికి నేను ఎప్పుడు సిద్ధంగా ఉంటానని సంగారెడ్డి అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తానని సంగారెడ్డి పట్టణంలోని పలు వార్డులు రోడ్ల నిర్మాణము, అంశాలపై అభివృద్ధికి నిధులు తీసుకువచ్చి పట్టణ అభివృద్ధికి కృషి చేస్తానని జగ్గారెడ్డి తెలిపారు. సంగారెడ్డి మున్సిపల్ చైర్ పర్సన్ గా( కూన సంతోష్ )ని ప్రకటించిన జగ్గారెడ్డి రాబోయే ఎన్నికల్లో కూన సంతోష్ మున్సిపల్ చైర్మన్ ఉంటారని, పలుమార్లు జగ్గారెడ్డి తెలపడం జరిగింది. కాంగ్రెస్ లో పని చేస్తున్న సీనియర్లకు కూడా తగిన అవకాశం ఉంటుందని సీఎం రేవంత్ రెడ్డి, కి కలిసి సంగారెడ్డి అభివృద్ధిపై అలాగే రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ విజయానికి అందరూ కలిసి పనిచేయాలని జగ్గారెడ్డి తెలిపారు. తాను ఓట్లు అడగడం లేదని సంగారెడ్డి ప్రజలకు అభివృద్ధి గురించి మాత్రమే చెప్తున్నాను అని, ప్రజలు నన్ను అభిమానించినన్ని రోజులు సంగారెడ్డి ప్రజలకు రుణపడి ఉంటాను అని జగ్గారెడ్డి తెలిపారు. డాక్టర్ మహేశ్వర శర్మ సిద్ధాంతి ఆధ్వర్యంలో జంబి పూజ కార్యక్రమం నిర్వహించారు. అంబేద్కర్ మైదానంలో ప్రజల సమక్షంలో ( జంబి) పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. మహేశ్వర శర్మ సిద్ధాంతి మాట్లాడుతూ విజయదశమి శుభ సందర్భంగా అందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని, డాక్టర్, మహేశ్వర శర్మ సిద్ధాంతి తెలిపారు. పూజా కార్యక్రమంలో జగ్గారెడ్డి కుటుంబ సభ్యులతో పాటు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, తోపాజి అనంత కిషన్, కూన సంతోష్, కిరణ్ గౌడ్, పట్టణ అధ్యక్షులు, జార్జ్ కాంగ్రెస్ నాయకులు మాజీ కౌన్సిలర్లు విజయదశమి ఉత్సవాలా లో పాల్గొన్నారు.

***టపాసుల వెలుగుల తో సంగారెడ్డి ప్రజల ఆనందోత్సవాలు***



అంబేద్కర్ మైదానంలో రావణాసుర దహనం సందర్భంగా వివిధ రకాల టపాసులు ప్రత్యేకంగా సంగారెడ్డి ప్రజలను ఆకట్టుకున్నాయి. ప్రజల కేరింతల మధ్యన రంగురంగుల బాణసంచాలతో ఆకాశం రంగుల మయంగా మారింది. ప్రతి దసరాకు ప్రత్యేకంగా ఇలాంటి కార్యక్రమాలు చేయడం చాలా గొప్ప విషయమని ప్రజలు అనుకోవడం, జగ్గారెడ్డి ప్రత్యేకత అని ప్రజలు తెలిపారు.



# అంగరంగ వైభవంగా ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాలు



**రాయికోడ్ , సూర్య మేజర్ న్యూస్**

మండల కేంద్రమైన రాయికోడ్ లో గురువారం నాడు రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ శతాబ్ది ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది. ముందుగా ముఖ్య అతిథిగా విచ్చేసిన ఇందూర్ ఆశ్రమ పీఠాధిపతి చెన్న మల్లిఖార్జున స్వామి,ముఖ్య వక్తగా విచ్చేసిన వడ్డేటి భూమేష్(మెదక్ విభాగ్ ప్రచారక్) భారతమాత,దుర్గాదేవి అమ్మవారు,ఆర్ఎస్ఎస్ వ్యవస్థాపకులు డాక్టర్ కేశవరావు బలిరామ్ పంత్ హెడ్గేవార్,గురూజీ చిత్రపటాలకు పూజాకార్యక్రమం నిర్వహించి జ్యోతి ప్రజ్వలన గావించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి చెన్న మల్లిఖార్జున స్వామి మాట్లాడుతూ మన ధర్మాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రతిఒక్కరి పై ఉందని గుర్తుచేస్తూ మన దేశాన్ని,ధర్మాన్ని కాపాడాల్సి వచ్చినప్పుడు ముందు ఉండాలి అని పిలుపునిస్తూ అందరికి విజయదశమి శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే ముఖ్య వక్త వడ్డేటి భూమేష్ మాట్లాడుతూ రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ ను 1925 విజయదశమి పర్వదినాన డాక్టర్ కేశవరావు బలిరామ్ పంత్ హెడ్గేవార్ మహారాష్ట్రలోని నాగపూర్ లో కొద్దిమందితో స్థాపించి నేడు లక్షల మంది స్వయంసేవకులు హిందు ధర్మం కోసం పాటుపడుతూ,వరదలు వచ్చిన చోట మరియు ఆపద సమయాన స్వచ్ఛందంగా వివిధ రకాల సేవ కార్యక్రమాలు చేస్తూన్న సంస్థ ఆర్ఎస్ఎస్ అని తెలిపారు,అలాగే రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్స్థాపించడానికి గల కారణాలు స్థాపించిన తర్వాత ఎదురైన సవాళ్ళను సవివరంగా వివరిస్తూ, ప్రతిఒక్కరు కూడా పంచ పరివర్తన్(5 పనులను) చేయాలని వాటి గురించి వివరిస్తూ మొదటగా భసమాజంలోని హిందువులందరిని ఏకతాటిపైకి తీసుకువచ్చి మన ధర్మ సంరక్షణ కోసం పాటుపడేవిధంగా చైతన్యం నింపాలని,రెండుస్వదేశీ వస్తువులనే ఉపయోగించాలని,మూడు కుటుంబ వ్యవస్థను విచిన్నం కాకుండా అందరూ ఉమ్మడి కుటుంబంగా వుండాలని,నాలుగవ పని పౌర హక్కులను అనగా రూల్స్ ను తూచా తప్పకుండా పాటించాలని,ఐదవ పని పర్యావరణ పరిరక్షణ కొరకు ప్లాస్టిక్ వాడకం తగ్గించాలని అలాగే పురుగు మందులు వాడకుండా సేంద్రియ వ్యవసాయం చేస్తూ భూమిని కాపాడాలని,ప్రకృతిని కాపాడేందుకు చెట్లను పెంచి వాటి పెరుగుదలకు తమ వంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు,అనంతరం పురవిధులగుండా స్వయంసేవకులు పథసంచలన్ నిర్వహించారు.

## ఘనంగా దసరా వేడుకలు



**సదాశివపేట సూర్య మేజర్ న్యూస్**

గురువారం సదాశివపేటలో విజయదశమి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో శివరాజ్ పాటిల్, చింతా గోపాల్, మునిపల్లి సత్యనారాయణ పాల్గొన్నారు. దుర్గమ్మ గుడి వద్ద శమీ వృక్షానికి పూజలు నిర్వహించి అనంతరం పాలపిట్టను దర్శించారు. రావణ దహనం మిరుమిట్లు గొలుపే బాణాసంచా వెలుగులు, ఆటపాట, డీజే చప్పుల్లు ఆహుతులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో సదాశివపేటలోని పుర ప్రముఖులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# ఎమ్మార్పీఎస్ జెండా ఆవిష్కరణ

**న్యాల్కల్,సూర్య మేజర్ న్యూస్ :**

మండలంలోని న్యామ్తాబాద్ గ్రామంలో ఎమ్మార్పీఎస్ నాయకులు శరణప్ప, సంగమేష్ ఆధ్వర్యంలో గురువారం నాడు ఎమ్మార్పీఎస్

న్యాల్కల్ మండల ఇంచార్జి జైరాజ్ మాదిగ అధ్యక్షణ న్యాల్కల్ లో ఏర్పాటు చేసిన ఆత్మ గౌరవ పతాక ఆవిర్భావ వేడుకలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆయుధాల రాంచందర్, అబ్రహం మాదిగలు పాల్గొని మాట్లాడారు. సామాజిక న్యాయం పునాదిగా ముప్పైఏళ్ల పాటు ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ కోసం అలుపెరుగని పోరాటం చేసి విజయం సాధించి మాదిగ జాతి ఆత్మ గౌరవ ప్రతీకగా భారతీయ సమాజంలో పద్మశ్రీ మందకృష్ణ మాదిగ నిలిచిపోయారని కొనియాడారు. అలాగే ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఆంధ్ర, రాయలసీమ ప్రాంతాల్లో సైతం ఉద్యమం నడిపిన చరిత్ర ఎమ్మార్పీఎస్ కు మాత్రమే దక్కిందన్నారు. ప్రమోషన్లలో రిజర్వేషన్లు సాధించిన ఘనత ఒక్క ఎమ్మార్పీఎస్ దేనని, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టం పరిరక్షణ ఉద్యమం చేసి చట్టాన్ని కాపాడిందన్నారు. ఎమ్మార్పీఎస్ నడిపిన గుండె జబ్బు పిల్లల ఉద్యమం చేసి దేశవ్యాప్త ఆరోగ్యశ్రీ పథకం రావడానికి స్ఫూర్తి నిచ్చిందని అన్నారు. వృద్ధులు , వికలాంగులు వితంతువులు పెన్షన్లు పెరగడానికి ఎమ్మార్పీఎస్ చేసిన ఉద్యమ ఫలితం అన్నారు. ఆకలి కేకల ఉద్యమ యాత్రతో రేషన్ బియ్యం పెంపు జరిగిందన్నారు. అమరవీరుల తల్లుల కడుపుకోత ఉద్యమంతో అమరుల కుటుంబాలకు న్యాయం జరిగేలా చేసిందని అన్నారు. ఇలాంటి ఎన్నో సామాజిక ఉద్యమాలు నిరంతరం చేసి సమాజంలోని అన్ని వర్గాలకు అండగా ఎమ్మార్పీఎస్ నిలిచిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు ఉల్లాస్ మాదిగ, ఎమ్మార్పీఎస్ జహీరాబాద్ నియోజకవర్గ ఇంచార్జి నిర్మల్ కుమార్ మాదిగ , మొగుడంపల్లి మండల అధ్యక్షులు శాంతకుమార్, గొల్ల శామ్, వడ్ల మొగులయ్య, సుక్కప్ప, రూబెన్, సొలొమోను, రత్నమ్మ, కనకమ్మా, సంగప్ప, సంజీవ్, గంగమ్మ, జాషువా,శ్రీను, యోహాను, యేసు, షాంరావ్ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా దసరా ఉత్సవాలు

**న్యాల్కల్,సూర్య మేజర్ న్యూస్ :**

విజయదశమి సందర్భంగా గురువారం నాడు మండల కేంద్రమైన న్యాల్కల్ తో పాటు ఆయా గ్రామాల్లో దసరా పండుగ వేడుకలు ఘనంగా జరిగాయి. ఇందులో భాగంగానే గురువారం సాయంత్రం ప్రతి ఒక్కరు నూతన వస్త్రాలు ధరించి జమ్మి చెట్టు వద్దకు చేరుకొని గిరీష్ రావు జోషి జమ్మి చెట్టుకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అక్కడినుంచి ఆయా దేవాలయాల వద్దకు వెళ్లి ప్రజలు ప్రత్యేక పూజలు చేసి అనంతరం వారి తల్లిదండ్రులకు జమ్మి ఆకులు పెట్టి ఆశీర్వాదాలు తీసుకున్నారు. అదే విధంగా ప్రజలందరూ ఒకరికి ఒకరు జమ్మి ఆకులు పట్టుకొని ఆలింగనం చేసుకొని దసరా శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అలాగే ఈ కార్యక్రమంలో గిరీష్ రావు జోషి, దిగంబర రావు జోషి, రామచంద్రరావు పవర్, సిద్ది లింగయ్య స్వామి, సతీష్ కులకర్ణి పట్లోళ్ల నర్సింహా రెడ్డి బక్కరెడ్డి గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



# మల్లికార్జున నగర్‌లో దేవి శరన్నవరాత్రి ఉత్సవాల ముగింపు

**రామచంద్రపురం మేజర్ న్యూస్**

రామచంద్రపురం మల్లికార్జున నగర్ కాలనీలో దుర్గ భవాని యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన 19వ దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు శనివారం రాత్రి వైభవంగా ముగిశాయి. తొమ్మిది రోజులపాటు అద్భుతమైన అలంకరణలతో, పూజా కార్యక్రమాలతో, సాంస్కృతిక వినోదాలతో కొనసాగిన ఈ శరన్నవరాత్రి ఉత్సవాలు చివరి రోజు ఊరేగింపుతో ముగిశాయి. అమ్మవారి ఊరేగింపు మంగళవాయిద్యాల నడుమ భక్తుల నినాదాలతో అతి శోభాయమానంగా సాగింది. ఈ సందర్భంగా నిర్వహించిన చీర వేలంపాటలో పవన్‌కుమార్ ?1,20,000కు దక్కించుకోగా, నోట్లదండను ఈశ్వర్ ?70,000లకు సొంతం చేసుకున్నారు. వేలంపాటలో కాలనీవాసులు ఉత్సాహంగా పాల్గొని ఉత్సవ వైభవాన్ని మరింతగా పెంచారు. సాంస్కృతిక కార్యక్రమాల్లో బాలబాలికలు, యువతులు, కళాకారులు తమ ప్రతిభను ప్రదర్శించగా, ప్రేక్షకులు విపరీతంగా ఆకర్షితులయ్యారు. ప్రత్యేకంగా మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించిన దుర్గ భవాని యూత్ అసోసియేషన్ సభ్యులను కాలనీవాసులు ప్రశంసలతో ముంచెత్తారు. ప్రతి సంవత్సరం శరన్నవరాత్రి వేడుకలను మరింత విశిష్టంగా నిర్వహిస్తూ వస్తున్న ఈ సంఘం, ఈసారి కూడా భక్తుల మనసులను హత్తుకునేలా కార్యక్రమాలను విజయవంతం చేసింది.





## అంగరంగ వైభవంగా దసరా వేడుకలు

### రావణాసురుని చిత్రపటం దహనం



**జిన్నారం మేజర్ న్యూస్:**

బొల్లారం మున్సిపాలిటీ పరిధిలో విజయదశమి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ పెద్దలు, నాయకులు ర్యాలీ నిర్వహించి స్థానిక హనుమాన్ ఆలయం వద్ద జమ్మి చెట్టుకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం జమ్మి ఆకులను పంచుకుంటూ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన రావణాసురుడి చిత్రపటాన్ని దహనం చేసి సంబరాలు జరుపుకున్నారు. దసరా వేడుకలతో మున్సిపాలిటీలో కోలాహలం నెలకొంది. కార్యక్రమంలో మున్సిపల్ సీనియర్ నాయకులు, తాజా మాజీ ప్రజాప్రతినిధులు, సీఐ ఎం.రవీందర్ రెడ్డి, స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.





## సమాజానికే సందేశం గాంధీజీ జీవన విధానం

### ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



**జిన్నారం మేజర్ న్యూస్:**

సమాజానికి ఒక గొప్ప సందేశాన్ని అందించి..ప్రపంచానికి ప్రజాస్వామ్య దేశాన్ని అందించిన మహోన్నత నాయకుడు జాతిపిత మహాత్మా గాంధీ అని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు.జిన్నారం మున్సిపల్ కేంద్రంలో సొంత నిధులతో ఏర్పాటుచేసిన మహాత్మా గాంధీ విగ్రహాన్ని గురువారం గాంధీ జయంతి రోజున ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. మహనీయుల చరిత్రను భవిష్యత్తు తరాలకు అందించాలన్న సమున్నత లక్ష్యంతో వారి విగ్రహాలు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. అహింస అనే ఆయుధంతో ఆంగ్లేయులను తరిమికొట్టిన మహోన్నత వ్యక్తి మహాత్మా గాంధీ అని కొనియాడారు. మహనీయులు భౌతికంగా గతించినప్పటికిని వారు చూపిన మార్గం, అనుసరించిన విలువలు ప్రతి ఒక్కరికి స్ఫూర్తి ప్రదాయకంగా నిలుస్తాయని అన్నారు. నేటికీ ప్రపంచంలోని ప్రతి దేశంలో గాంధీ చూపిన మార్గాన్ని అనుసరిస్తున్నారని అన్నారు. గాంధీ జయంతి రోజున ఆయన విగ్రహాన్ని ఆవిష్కరించడం తన అదృష్టంగా భావిస్తున్నట్లు తెలిపారు.అనంతరం స్థానికంగా ఏర్పాటు చేసిన దేవి మండపాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ అంజిరెడ్డి, జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ ప్రభాకర్, మున్సిపల్ కమిషనర్ తిరుపతి, సీనియర్ నాయకులు గూడెం మధుసూదన్ రెడ్డి, గ్రామ పుర ప్రముఖులు పాల్గొన్నారు.

## అంగరంగవైభవంగా దసరా ఉత్సవాలు

### చిన్నారులు, పెద్దలు ఆటహాస్యంగా పండుగ సందడి



**జహీరాబాద్, మేజర్ న్యూస్ :**

విజయదశమి సందర్భంగా గురువారం జహీరాబాద్ నియోజకవర్గంతో పాటు, ఆయా గ్రామాలలో దసరా పండుగను ఘనంగా జరుపుకున్నారు. రాయిపల్లి (డి) గ్రామంలో గ్రామ పెద్దలు, ప్రజలు, చిన్నారులు జంబి చెట్టు వద్ద పూజలు నిర్వహించి జంబి ఆకులు తీసుకుని ఒకరినొకరు కలుసుకొని దసరా పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఇదిలా ఉంటే గురువారం సాయంత్రం ప్రతి ఒక్కరు నూతన వస్త్రాలు ధరించి జమ్మి చెట్టు వద్దకు చేరుకొని జమ్మి చెట్టుకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అక్కడి నుంచి ఆయా దేవాలయాల వద్దకు వెళ్లి ప్రజలు ప్రత్యేక పూజలు చేసి ప్రజలు సుభిక్షంగా ఉండాలని ఆ భగవంతుని వేడుకున్నారు. అనంతరం వారి తల్లిదండ్రులకు జమ్మి ఆకులు పెట్టి ఆశీర్వాదాలు తీసుకున్నారు. అదే విధంగా ప్రజలందరూ ఒకరికి ఒకరు జమ్మి ఆకులు పట్టుకొని ఆలింగనం చేసుకొని దసరా శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ ని కలిసిన కాంగ్రెస్ నాయకులు

**న్యాల్కల్, సూర్య మేజర్ న్యూస్ :**

దసరా పండుగను పురస్కరించుకొని గురువారం నాడు జహీరాబాద్ పార్లమెంట్ సభ్యుడు సురేష్ కుమార్ షెట్కర్ ను మండల కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను అన్ని స్థానాలు కైవసం చేసుకునేలా ప్రతి కార్యకర్త కలిసి పనిచేయాలని ఎంపీ సురేష్ షెట్కర్ నాయకులకు పిలుపునిచ్చారు. అలాగే గెలుపు గుర్రాలకు టికెట్ కేటాయించి గెలిపించుకునే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు. ఎంపీని కలిసిన వారిలో కాంగ్రెస్ పార్టీ మండల సీనియర్ నాయకుడు కొత్తపల్లి భాస్కర్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి చంద్రప్ప, పిఎసిఎస్ చైర్మన్ సిద్ధి లింగయ్య స్వామి, నాయకులు శ్రీనివాస్ రెడ్డి, మహమ్మద్ రఫీ, ఆయా గ్రామాల నాయకులు తదితరులు ఉన్నారు.





## ఘనంగా దసరా మహోత్సవం

**రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్**



మండల కేంద్రమైన రాయికోడ్ తోపాటు వివిధ గ్రామాల్లో గురువారం నాడు దసరా మహోత్సవం ను ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా గ్రామగ్రామాన పిల్లలు, పెద్దలు,యువకులు నూతన వస్త్రాలు ధరించి డప్పుచప్పులతో శీలంఘం వెళ్లి జమ్మి చెట్టుకు పూజ చేసి జమ్మి ఆకును గ్రామంలోని దేవుళ్ళ దగ్గర పెట్టి పండగ శుభాకాంక్షలు తెలుపుకుంటూ జమ్మి ఆకును ఇచ్చిపుచుకుంటూ ఒకరినొకరు ఆప్యాయంగా ఆలింగనం చేసుకున్నారు.

సూర్య www.suryaa.com
శనివారం 04 అక్టోబర్ 2025

## సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ కు దసరా శుభాకాంక్షలు తెలిపిన నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు



**సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్**

సదాశివపేట ఎమ్మెల్యే నివాసం వద్ద సంగారెడ్డి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి BRS పార్టీ ముఖ్య నేతలు, నాయకులు ,కార్యకర్తలు వచ్చి ఎమ్మెల్యే ని కలసి జమ్మి బంగారం ఇచ్చి దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు ప్రజలు ఆనందంగా, సుఖశాంతులతో ఉండాలని, ప్రతి ఇంటిలో సిరిసంపదలు అలముకోవాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు ఎమ్మెల్యే ని కలసిన వారిలో నియోజకవర్గ బిఆర్ ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఉన్నారు

## అనారోగ్యంతో సిపిఎం మండల కార్యదర్శి తండ్రి మృతి

**సిద్దిపేటరూరల్, మేజర్ న్యూస్:**



అనారోగ్యంతో సిపిఎం మండల కార్యదర్శి మామిడాల కనకయ్య తండ్రి మామిడాల మల్లయ్య మరణించగా విషయం తెలుసుకున్న సిపిఎం జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి మండల పరిధిలోని వెంకటాపూర్ గ్రామానికి వెళ్లి ఆయన మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కనకయ్య కుటుంబాన్ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి వర్గ సభ్యులు కాముని గోపాలస్వామి, శశిధర్, భాస్కర్, నవ తెలంగాణ మేనేజర్ రేవంత్ కుమార్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా దసరా వేడుకలు

**మేజర్ న్యూస్,నంగునూరు:-**

నంగునూరు మండలంలోని వివిధ గ్రామాల్లో గురువారం దసరా వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. విజయదశమి సందర్భంగా గ్రామాల్లోని ప్రధాన చౌరస్తాల వద్ద జాతీయ జెండాను ఎగరవేశారు. ఆయా గ్రామాల్లో గడి మైసమ్మల వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి జమ్మి పూజ నిర్వహించారు. మండలంలోని నంగునూరు గట్ల మల్యాల నర్మెట్ట ఖాతా ఖానాపూర్ బద్దిపడగ పాలమాకుల తిమ్మాయపల్లి తదితర గ్రామాల్లో ప్రశాంతంగా దసరా వేడుకలను జరుపుకున్నారు. నంగునూరు లోని జమ్మి చెట్టుకు గ్రామస్తులు పూజలు నిర్వహించి ఒకరికి ఒకరు శుభాకాంక్షలు తెలిపారు.



# షార్ట్ సర్క్యూట్ తో ఇల్లు దగ్ధం.

### -కాలి బూడిదైన డబ్బులు, పలు విలువైన వస్తువులు, ఏడు లక్షల నష్టం.-

### ఘటన సమయంలో ఇంట్లో ఎవరూ లేకపోవడంతో తప్పిన ప్రమాదం.





**సిద్దిపేట రూరల్, మేజర్ న్యూస్:**

షార్ట్ సర్క్యూట్ తో ఇల్లు దగ్ధమైన సంఘటన మండల పరిధిలోని పెద్ద లింగారెడ్డిపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. గ్రామస్తులు, రెవెన్యూ, పోలీస్ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన గడ్డం దనాకర్ రెడ్డి రోజులాగే కుటుంబ సభ్యులతో కలిసి వ్యవసాయ పనుల కోసం శుక్రవారం ఉదయం పొలం వద్దకు వెళ్లాడు. కాగా మధ్యాహ్నం ఒంటిగంట సమయంలో అతని ఇంట్లో షార్ట్ సర్క్యూట్ జరగడంతో ఇంట్లోని వస్తువులన్నీ కాలిపోవడంతో పాటు గూన ఇల్లు అవ్వడం వల్ల, కట్టెలు అన్నీ అంటుకొని పైకప్పు కూలిపోయింది. కాగా ప్రమాద సమయంలో అందరూ పొలం వద్ద ఉండటంతో ప్రాణ నష్టం తప్పింది. ప్రమాదాన్ని గమనించిన స్థానికులు పోలీస్, ఫైర్ సిబ్బందికి సమాచారం అందించి వారి సహాయంతో మంటలను అర్పి వేశారు. ఇంట్లోని లక్ష రూపాయల డబ్బుతో పాటు, విలువైన వస్తువులు, బియ్యం తదితర వాటితో కలిపి సుమారు 7 లక్షల వరకు నష్టం వాటిల్లినట్టు దనాకర్ రెడ్డి తెలిపారు. రూరల్ ఆర్ ఐ శ్రీనివాస్ రెడ్డి గ్రామానికి వెళ్లి పంచనామా నిర్వహించి నష్టం వివరాలను నమోదు చేసుకున్నారు.

అధైర్య పడొద్దు..అండగా ఉంటా..

షార్ట్ సర్క్యూట్ విషయం తెలుసుకున్న సిద్దిపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పూజల హరికృష్ణ గ్రామానికి వచ్చి ప్రమాద కారణాలను అడిగి తెలుసుకున్నారు. అధైర్య పడవద్దని ప్రభుత్వం దృష్టికి నష్టం వివరాలను పంపించి, ఆదుకుంటానని హామీ ఇచ్చారు.



## శోభాయమానంగా అమ్మవారి నిమజ్జన శోభాయాత్ర



**కుకునూరుపల్లి,మేజర్ న్యూస్..**

దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో నిత్యం పూజలందుకున్న దుర్గామాత అమ్మవారి శోభాయాత్ర కుకునూరుపల్లి మండల కేంద్రంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన శోభాయాత్ర కనుల పండువగా నిర్వహించారు.దుర్గాదేవి అమ్మవారు కు మంగళ హారతులతో స్వాగతం పలికిన భక్తులు,శోభాయాత్రలో మహిళలు కోలటాలతో అడి పాడి అలరించారు . అమ్మవారిని ఎడుపాయలలో నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం సభ్యులు మహిళలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు



# సాయుధ దళ కార్యాలయంలో ఘనంగా ఆయుధపూజ







**సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్......**

పోలీస్ కమిషనరేట్ పెద్దకోడూర్ గ్రామ శివారులోగల సాయుధ దళాల కార్యాలయంలో బుధవారం రోజున ఏఆర్ అడిషనల్ డీసీపీ సుభాష్ చంద్రబోస్, దుర్గదేవి అమ్మవారి నవరాత్రులులో భాగంగా ఆయుధాలకు, ప్రభుత్వ వాహనాలకు వేదమంత్రాలతో శాస్త్రోక్తంగా పూజలు చేశారు, మరియు జమ్మి చెట్టుకు పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చేసే ప్రతి పనిలో అధికారులు సిబ్బంది విజయం సాధించాలని ఆకాంక్షించారు. దుర్గమాత కరుణాకటాక్షాలు పోలీసులకు ఎల్లవేళలా ఉండాలని ఆకాంక్షిస్తూ పూజలు నిర్వహించడం జరిగిందన్నారు. చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తుగా విజయదశమి పండుగను జరుపుకోవడం అలనాటి నుంచి వస్తున్న సంప్రదాయం అని చెప్పారు .సమాజంలో చెడును పారదోలెందుకు పోలీస్ విభాగం నిరంతరం కృషి చేస్తుందన్నారు. ఏఆర్ పోలీస్ అధికారులకు మరియు సిబ్బంది, దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రిజర్వ్ ఇన్స్పెక్టర్లు పూర్ణచందర్, ధరణి కుమార్, విష్ణు ప్రసాద్, కార్తీక్, ఆర్ఎస్ఐలు సాయిచరణ్, సాయి ప్రసాద్, నిరంజన్, అభిలాష్, పుష్ప, ఏఆర్ అధికారులు సిబ్బంది మరియు సాయుధ దళ పోలీసులు, పోలీస్ మోటారు వాహనాల చోదకులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా చిలుముల రంగారెడ్డి ఐదవ వర్ధంతి



**కౌడిపల్లి మేజర్ న్యూస్ :**

కౌడిపల్లి మండల కేంద్రంలో నర్సాపూర్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే చిలుముల మదన్ రెడ్డి, సోదరుడు కీ"శే "చిలుముల రంగారెడ్డి, ఐదవ వర్ధంతి సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి, తో పాటు మల్కాజిగిరి మాజీ శాసనసభ్యులు మైనంపల్లి హనుమంతరావు, మెదక్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్పర్సన్ చిలుముల సుహాసిని రెడ్డి, నర్సాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే వాకిటి సునీత లక్ష్మారెడ్డి, మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రెడ్డిపల్లి ఆంజనేయులు గౌడ్ లు హాజరై ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో చిలప్ చెడు మాజీ జెడ్పిటిసి చిలుముల శేష సాయి రెడ్డి, మాజీ సిడిసి చైర్మన్ చిలుముల దుర్గారెడ్డి, మాజీ సర్పంచ్ వెంకటేశ్వర్ రెడ్డి, చిన్న చిన్నంరెడ్డి, పెద్ద చిన్నంరెడ్డి, నాయకులు చంద్రం కృష్ణ గౌడ్, కౌడ శ్రీనివాస్ గుప్త, కురుమ లక్ష్మణ్, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు సారా రామా గౌడ్ లతో పాటు జిల్లా మరియు మండలంలోని కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొనారు.



## ఘనంగా మహాత్మా గాంధీ జయంతి వేడుకలు

**మర్కుక్ మేజర్ న్యూస్:**



మండలంలోని చేబర్తి గ్రామంలో జాతిపిత మహాత్మా గాంధీ ఆశాయాల కోసం యువత ముందుకు రావాలని , మాజీ జడ్పీటీసీ రామచంద్రం యాదవ్, మాజీ వైస్ ఎంపీపీ మంద బాల్ రెడ్డి, అన్నారు. గురువారం సారథి ఫౌండేషన్ అధ్యక్షులు గుడాల శేఖర్ గుప్త ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ జయంతి వంటి మామిడి మార్కెట్ కమిటీ డైరెక్టర్ ర్యాకం యాదగిరి , చేబర్తి మాజీ ఉపసర్పంచ్ గుర్రాల స్వామితో కలసి మహాత్మాగాంధీ 156 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహాత్మా గాంధీ చిరస్మరణీయులని, బ్రిటిష్ కబంధహస్తాల నుండి భారత దేశానికి స్వాతంత్రం రావడానికి ముఖ్య భూమిక పోషించరన్నారు.ఆయన ప్రజల గుండెల్లో ఎప్పటికీ ఉంటారని, శాంతి అహింస మార్గంలో స్వాతంత్రాన్ని తీసుకువచ్చిన మహాత్మా గాంధీని ప్రపంచ దేశాలు, స్మరిస్తాయన్నారు, గాంధీ చూపిన బాటలో ప్రతి ఒక్కరూ నడవాలని ఆకాంక్షించారు, ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ చేబర్తి గ్రామ శాఖ అధ్యక్షులు గ్యార మల్లేశం,గుడాల నరేశ్ గుప్తా,నాయకులు తోట సత్తయ్య,బబ్బూరి ఓంకార్,జాలని యాదగిరి ,చిన్ని కృష్ణ,కరుణాకర్,బలరాం,యువకులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు

## బి ఆర్ ఎస్ మండల అధ్యక్ష పదవికి రాజీనామా..

**పెద్ద శంకరంపేట్ మేజర్ న్యూస్**




మండల బి.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షుడు వాసూరు మురళి పంతులు శుక్రవారం అధ్యక్ష పదవికి రాజీనామా చేశారు.. వి ఆర్ ఎస్ మండల అధ్యక్ష పదవికి.. పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేస్తూ పార్టీ జిల్లా అధ్యక్షురాలు పద్మ దేవేందర్ రెడ్డి.. నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డిలకు లేఖలను పంపినట్లు వివరించారు.. వ్యక్తిగత కారణాలవల్ల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్ష పదవికి పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్లు తెలిపారు.. తన రాజీనామా లేఖను ఆమోదించి పార్టీ బాధ్యతల నుండి తప్పించాలని కోరారు..

## ఘనంగా విజయదశమి వేడుకలు..

**పెద్ద శంకరంపేట్. మేజర్ న్యూస్**

పెద్ద శంకరంపేట తో పాటు మండల పరిధిలోని ఆయా గ్రామాలలో గురువారం విజయదశమి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.. శమీ చెట్టుకు ప్రత్యేక పూజలు చేసిన అనంతరం జంబి ఆకును ఒకరికి ఒకరు ఇచ్చుకుంటూ పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.. పెద్ద శంకరంపేట నుండి రామాలయంలో గడికోటలో ఆయా దేవాలయాలలో రాంపూర్ దుర్గమ్మ దేవాలయాలలో భక్తులు అధిక సంఖ్యలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు చేశారు..



# ఘనంగా మహాత్మా గాంధీ జయంతి వేడుకలు..




**రామాయంపేట మేజర్ న్యూస్**

నిజాంపేట మండల కేంద్రంలో శ్రీ దుర్గామాత ఉత్సవ కమిటీ,తిప్పనగుల్ల గ్రామంలో శ్రీ చైతన్య యూత్ గ్రామ పెద్దల సమక్షంలో మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వతంత్రానికి మార్గము చూపిన గాంధీ సత్యమేవ జయతే ఆయుధంగా అహింస మార్గంలో పోరాడి కోట్లాది భారతీయుల స్వేచ్ఛ స్వతంత్రాన్ని అందించిన జాతిపిత మాత్మ గాంధీజీ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో దుర్గామాత ఉత్సవ కమిటీ సభ్యులు, చైతన్య యూత్ సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# మహాత్మ గాంధీ జయంతి వేడుకలు:

**కొల్చారం మేజర్ న్యూస్..**

కొల్చారం మండలం లో మహాత్మా గాంధీ జయంతి వేడుకలు ప్రతి సంవత్సరం అక్టోబర్ 2న మహాత్మా గాంధీ జయంతి ని జరుపుకుంటారు సత్యం అహింస శాంతి అనే ఆయన తత్వశాస్త్రంతో భారత స్వాతంత్ర్య ఉద్యమానికి రూపకల్పన చేశారు గాంధీ. ఇప్పటికీ ఈ నినాదంతో ఆయన ప్రపంచానికి స్ఫూర్తినిస్తూనే ఉన్నారు. బ్రిటిష్ వలస పాలనకు వ్యతిరేకంగా అహింసనే ఒక శక్తివంతమైన ఆయుధంగా మార్చి స్వతంత్ర భారతదేశానికి పునాది వేశారు మహాత్మ గాంధీ అందుకే ఆయన సేవలను గుర్తు చేసుకుంటూ గాంధీ పుట్టిన రోజున దేశవ్యాప్తంగా గాంధీ జయంతి చేసుకుంటారు కొల్చారం మండలం గ్రామంలో ని మహాత్మ గాంధీ జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు గాంధీ విగ్రహానికి పూలమాల వేసి కొబ్బరికాయలు కొట్టి మహాత్మా గాంధీ జయంతి వేడుకలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో కొల్చారం తాజా మాజీ సర్పంచ్ రాజా గౌడ్ కొల్చారం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దేవన్న గారి శేఖర్ కొల్చారం కారోబా వడ్ల ప్రభాకర్ జులకంటి సంగమేశ్వర్ కొల్చారం మాజీ ఎంపీటీసీ కృష్ణ మాజీ ఉప సర్పంచ్ చెన్నయ్య కృష్ణ విశ్రాంతి ఉద్యోగులు వీరయ్య బిజెపి ప్రధాన కార్యదర్శి రాజేందర్ గౌడ్ తమ్మలి సంతోష్ భాస్కర్ చిన్న రాములు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



# చల్మెడలో వైభవంగా విజయదశమి వేడుకలు





**రామాయంపేట మేజర్ న్యూస్**

నిజాంపేట మండలం చల్మెడ గ్రామంలో వెలిసిన శ్రీ తిరుమలనాథ స్వామి సన్నిధిలో అంగరంగ వైభవంగా విజయదశమి దసరా మహెూత్సవ వేడుకలను ఘనంగా చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాచకొండ అడిషనల్ డిసిపి నంద్యాల నర్సింహారెడ్డి, రామాయంపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకట రాజా గౌడ్, హాజరై జమ్మి చెట్టు పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఎస్సై రాజేష్ మాట్లాడుతూ చల్మెడ గ్రామంలో ప్రాచీనమైనటువంటి శ్రీ తిరుమల స్వామి ఆలయంలో విజయదశమి పండుగ వేడుకలను గ్రామ ప్రజలే కాకుండా చుట్టుముట్టు గ్రామాల ప్రజలు హాజరై పండుగ వేడుకలను భక్తిశ్రద్ధలతో ప్రశాంతమైన వాతావరణంలో జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు. పూర్వకాలం పండుగలు చేపట్టినట్టుగా గ్రామస్తులందరూ కలిసి పండుగ జరుపుకోవడం గొప్ప విషయం అన్నారు. అలాగే జింబి చెట్టు పూజ అనంతరం స్వామివారి పల్లకి సేవ కార్యక్రమం చేపట్టారు. మరోసారి మండల ప్రజలందరికీ దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలోఆలయ కమిటీ చైర్మన్ అక్కపల్లి రామ్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు చప్పట ముత్యంరెడ్డి,తాజా మాజీ సర్పంచ్ చప్పట నరసింహారెడ్డి, డైరెక్టర్లు బాజా రమేష్,ఎల్లా గౌడ్, కాకి రాజయ్య, బొమ్మెన మల్లేశం తుమ్మల రమేష్, గ్రామస్తులు ఐపాల్గొన్నారు.

# ఘనంగా దసరా పండుగ వేడుకలు



**రామాయంపేట మేజర్ న్యూస్**

రామాయంపేట నిజాంపేట మండల వ్యాప్తంగా గురువారం దసరా పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ మేరకు నిజాంపేట మండల కేంద్రంలో శ్రీ దుర్గా మాత ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో కాషాయ ధ్వజారోహణ కార్యక్రమం చేపట్టి మహిషాసుర మర్దిని దహనం చేపట్టారు. అనంతరం గ్రామస్తులు డబ్బు చప్పుల మధ్య ఊరేగింపుగా తరలి స్థానిక పెద్దమ్మ దేవాలయం వద్ద పాలపిట్టను దర్శించుకుని జంబి చెట్టు కు పూజలు చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామ పురోహితులు విశ్వేశ్వర శర్మ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం గ్రామస్తుల సహకారంతో పాలపిట్టను చూసి దసరా పండుగ ఉత్సవాలను ఘనంగా నిర్వహించుకుంటామని తెలిపారు. దసరా పండుగ రోజు పాలపిట్టని చూస్తే విజయానికి చిహ్నంగా భావిస్తూ జంబిని తీసుకుని ఒకరికి ఒకరు అలాయి భళాయి చేసుకుని స్నేహపూర్వకంగా పండుగ వేడుకలు జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుందన్నారు. హిందూ బంధువులందరికీ దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అలాగే నందిగామలో బాట పోచమ్మ ఆలయం వద్ద జమ్మి చెట్టుకు పూజలు నిర్వహించి దసరా పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో పురోహితులు వేలేటి లక్ష్మణ శాస్త్రి రామ్మోహన్ శాస్త్రి, ఉత్సవ కమిటీ సభ్యులు చల్మెటి నాగరాజు, తిరుమల గౌడ్, రాములు గౌడ్, రంజిత్ గౌడ్, చీకోటి వెంకటేశం, వై వెంకటేశం, మాజీ సర్పంచ్ బజార్ తిరుమల గౌడ్, మాజీ ఎంపిటిసి వెంకటస్వామి, పప్పుల కిష్టారెడ్డి, వెల్దుర్తి వెంకటేష్ గౌడ్,వెంకట్ రెడ్డి, మాసుల కృష్ణ,జిపి స్వామి, వినయ్ గౌడ్,తిరుపతి, శ్రీనివాస్ గౌడ్, సంగు స్వామి, నాలం శ్రీనివాస్ గౌడ్, బాగా తిరుమల్, ఆకుల రమేష్,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# డీఎస్పీగా మొదటి ర్యాంకు సాధించిన ప్రణయ్ సాయి కి సన్మానం..




**రామాయంపేట మేజర్ న్యూస్**

నిజాంపేట శ్రీ సాయి నర్సింగ్ హెూమ్ డాక్టర్ శ్రీనివాస్ అల్లుడు గ్రూప్ వన్ లో స్టేట్ మొదటి ర్యాంక్ డిఎస్పి గా సాధించడం హర్షం వ్యక్తం చేస్తూ గురువారం డాక్టర్ శ్రీనివాస్ కుటుంబ సభ్యులు ఆయనను శాలువాతో సన్మానించడం జరిగింది. డీఎస్పీగా మొదటి ర్యాంకు సాధించడం సంతోషంగా ఉందన్నారు. తన కష్టానికి మంచి ఫలితం వచ్చిందని ప్రణయ్ సాయి అభినందించారు.

## ఘనంగా గాంధీ జయంతి వేడుకలు..



**పెదశంకరంపేట్ మేజర్ న్యూస్**

. గాంధీ జయంతి పురస్కరించుకొని గాంధీ విగ్రహానికి ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో.. గురువారం పూలమాలలు వేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం బాధ్యులు గాదిగారి గంగాధర్ కందుకూరి రవీందర్. చక్రం సంతోష్ కుమార్ మల్లేశం సంతోష్. శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.. మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రాయున మధు నారా గౌడ్ రాజేందర్ గౌడ్ తదితరులు గాంధీ విగ్రహానికి పూలమానులు వేశారు...

## అంగరంగ వైభవంగా దసరా వేడుకలు

**తూప్రాన్ మేజర్ న్యూస్**

తూప్రాన్ ఉమ్మడి మండలంలోని గురువారం దసరా పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించారు, తూప్రాన్ మున్సిపాలిటీ పట్టణంలోని స్థానిక సుభాష్ విగ్రహం వద్ద జమ్మి చెట్టుకు పూజలు చేపట్టారు , అనంతరం పట్టణంలోని మహంకాళి ఆవరణంలో ఏర్పాటుచేసిన దుర్గామాత ప్రత్యేక పూజలు నిర్వహించి మహిళా భక్తులు భారీ ఎత్తున దుర్గా భవాని దర్శించుకున్నా రు ఒకరినొకడ్ని ఆ లింగం చేసుకొని ఘనంగా నిర్వహించారు,న రావణాసుర దహనం చేపట్టారు.అనంతరం గ్రామస్తులు డబ్బు చప్పుల మధ్య ఊరేగింపుగా చేపట్టారు.ఈ సందర్భంగా పట్టణ పురోహితులు , మున్సిపల్ కమిషనర్ గణేష్ రెడ్డి, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నంద్యాల శ్రీనివాస్, గ్రామ పెద్దలు కుల సంఘాలు పట్టణ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## గాంధీ జయంతి వేడుకలు



### మున్సిపల్ కమిషనర్ పాతూరి గణేష్ రెడ్డి

**తూప్రాన్ : మేజర్ న్యూస్**

తూప్రాన్ మున్సిపాలిటీ కార్యాలయ ఆవరణంలో గురువారం కమిషనర్ గణేష్ రెడ్డి గాంధీ జయంతి సందర్భంగా గాంధీ చిత్రపటానికి నివాళు లర్పించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోధుడు ఆయన చేసిన సేవలను కొనియాడారు, మున్సిపల్ కమీషనర్ పాతూరి గణేష్ రెడ్డి అనంతరం పట్టణ ప్రజలకు విజయ దశమి శుభాకాంక్షలు తెలిపారు. పట్టణంలోని విజయదశమి సందర్భంగా పట్టణంలోని జాతీయ జెండాను ఎగరవేశారు, ఇంతకుముందు అన్ని రాజకీయ పార్టీ నాయకులు గాంధీ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు, ఈ కార్యక్రమంలో మున్సిపల్ తొలి చైర్మన్ రాఘవేంద్ర గౌడ్, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గాంధీ జయంతి వేడుకల్లో మహాత్మా గాంధీ స్వాతంత్ర సమయోధులేని ఆయన చేసిన సేవలు గుర్తు చేశారు, అనంతరం విజయదశమి తెలంగాణ రాష్ట్రంలో అతిపెద్ద పండుగ విజయదశమిని దసరా శుభాకాంక్షలు తెలియజేశారు, కుల సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు

# ఘనంగా ఆరెస్సెస్ శత జయంతి ఉత్సవాలు



**తూప్రాన్ : మేజర్ న్యూస్**

తూప్రాన్ పట్టణంలో రాష్ట్రీయ మహంకాళి దేవాలయం వద్ద ప్రారంభమైన పదసంచలన్ శోభాయాత్రలో దాదాపు 500 మంది స్వయంసేవకులు పూర్ణగణవేష్ లో పాల్గొని కదం కదం కలిపి నినాదాలతో పట్టణ వీధుల గుండా ప్రదర్శన నిర్వహించారు. డాక్టర్ హెడ్గేవార్, గురూజీ, భారతమాత చిత్రపటాలను రథంపై ప్రతిష్టించి, ముందుగా భగవద్ధ్వజండా ఊపిరి తాకేలా ఎగరేయగా, బ్యాండ్ వాద్యాల గళం, "లెఫ్ట్–రైట్" నినాదాలతో స్వయంసేవకులు ఆరెస్సెస్ శక్తిని ప్రతిబింబించారు. ఎడమచేతిలో దండ, తెల్లచొక్కా, కాకి ప్యాంట్, షూ–సాక్స్ తో పదవేశ్ ధరించిన స్వయంసేవకులు 5 కిలో మీటర్ల పాటు శోభాయాత్ర కొనసాగించారు. శోభాయాత్ర మార్గం మహంకాళి దేవాలయం నుంచి బయలుదేరిన శోభాయాత్ర జాతీయ రహదారి గుండా నర్సాపూర్ చౌరస్తా, మున్సిపల్ కార్యాలయం, తిరిగి మహంకాళి దేవాలయం వద్ద ముగిసింది. భారీ బందోబస్తు శోభాయాత్రలో ఎటువంటి అంతరాయం కలగకుండా తూప్రాన్ ఎస్ఐ శివానందం, యాదగిరి, సీఐ రంగా కృష్ణ పోలీసులు ప్రత్యేక బందోబస్తు నిర్వహించారు.హాజరైన ప్రముఖులు ఈ కార్యక్రమంలో స్వయం సేవక్ లు మామిడి నివేదన, స్వామి, ఏపూరి రాజు బయ్యా, తాటి వెంకటేష్, గెంటియల నాగరాజు, చర్క వివేక్, మంచి గణేష్, కోడిప్యాక సంతోష్ కుమార్, రామునిగారి అశోక్ కుమార్ గౌడ్, తాటి విఠల్, సీనియర్ జర్నలిస్ట్ జానకిరామ్ సిఆర్, ప్రెస్ క్లబ్ ప్రెసిడెంట్ కంఠాయపాలెం వేణుగోపాల్, శాడ కోటేశ్వర రావు, మామిడి వెంకటేష్, మధు, బొడ్డు శ్రీహరి, బండారు దుర్గరాజు యాదవ్, భూమన్నగారి జానకిరామ్ గౌడ్, రామునిగారి మహేష్ గౌడ్, సిద్ధిరాములు యాదవ్, తదితరులు పాల్గొన్నారు,

# శ్రీ దుర్గ భవాని శోభయాత్ర మహోత్సవం:





**కొల్చారం మేజర్ న్యూస్............**

కోల్చరం మండల కేంద్రం లో శ్రీ దుర్గ భవాని నవరాత్రులు ఘనంగా జరుపుకున్నారు ఈ నవరాత్రుల్లో భాగంగా దుర్గాభవాన్ని రోజుకో రూపంలో అమ్మవారిని భక్తులు తమ శక్తి మేర పూజలు చేసి అమ్మవారి కృపకు పాత్రులు అయ్యారు శుక్రవారం శోభయాత్రకు తరలి వెళ్లిన భక్తులు శోభాయాత్ర అనేది నవరాత్రుల పండుగలో భాగంగా దుర్గాదేవిని పూజించిన తర్వాత, ఆమెను గంగా నదికి సాగనంపేందుకు నిర్వహించే వైభవమైన ఊరేగింపు. ఈ శోభాయాత్రలో ప్రత్యేక డిజే పాటలు, కోలాటాలు, భజన కార్యక్రమాలు, యువత ఆటపాటలతో ఉత్సాహంగా అమ్మవారిని ఊరేగిస్తారు. నవరాత్రి పండుగలో దుర్గాదేవిని తొమ్మిది రోజుల పాటు పూజించిన తర్వాత, చివరి రోజున ఆమెను గంగానదికి లేదా సమీపంలో ని చెరువుల వద్దకు నిమజ్జనం చేయబడే ప్రదేశానికి తీసుకెళ్లే సమయంలో ఈ ఊరేగింపు నిర్వహిస్తారు భవాని కమిటీ సభ్యులు సంప్రదాయ దుస్తువులతో కనువిందు చేశారు దుర్గ భవాని వీధుల వద్దకు రాగానే భక్తులు అమ్మవారికి హారతులు కొబ్బరికాయ కొట్టి అమ్మవారి కృపకు పాత్రులు అయ్యారు ఈ కార్యక్రమంలో జూలకంటి సంగమేశ్వర్ గంగసాని రాజిరెడ్డి ముత్యం ప్రవీణ్ కుమార్ చెన్నయ్య దుర్గా ప్రసాద్ గౌడ్ చిన్న రాములు రాజేందర్ గౌడ్ చౌరిగారి సాయి భాస్కర్ విశ్వం వనమాల శ్రీధర్ బొజ్జ సంపత్ ముత్యం శ్రీనివాస్ ఆరుగుండా అశోక్ నరేందర్ రెడ్డి అఖిల్ చంద్రశేఖర్ భూపాల్ దుర్గ భవాని కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# దుర్గమ్మ ఆలయం వద్ద అన్న ప్రసాదం

**రేగోడుమేజర్ న్యూస్ :**



మండల కేంద్రమైన రేగోడు లో దుర్గమ్మ ఆలయం వద్ద దుర్గామాత నవరాత్రుల సందర్భంగా శుక్రవారం దుర్గామాత నిమజ్జనం లో భాగంగా రేగోడు గ్రామానికి చెందిన ఎక్కిలి శ్రీకాంత్ రేగోడు దుర్గామాత వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో దుర్గామాత ఆలయ కమిటీ సభ్యులు, నాయకులు, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.